ఎరుపెక్కిన ఎర్రగుంట్ల

హోరెత్తిన ప్రజానాట్యమండలి గీతాలు -కదం తొక్కిన రైతన్నలు

రైతు సంఘం మహాసభ విజయవంతం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా 19వ మహాసభలు శనివారం పారిశ్రామికకేంద్రమైన ఎర్రగుంట్లలో విజయవంతంగా ముగిశాయి. తొలుత స్థానిక ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడామైదానం వద్ద నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా కడప రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణం వరకు భారీ ర్యాలీ సాగింది. ర్యాలీ అగ్రభాగాన సీపీఐ, రైతు సంఘం నేతలు జి.ఈశ్వరయ్య, కాటమయ్య, గాలి చంద్ర, ఎం.వి.సుబ్బారెడ్డి, పోటిరెడ్డి భాస్కర్ తదితరులు నడువగా రైతులు, వ్యవసాయ కూలీలు ఆకుపచ్చ కండువాలు మెడలో ధరించి ఎర్రజెండాలను చేతబూని వారిని అనుసరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు డప్పులు వాయిస్తూ చిందులు వేస్తూ -2లో



విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 7, జనవరి 2024 | 8 పేజీలు

ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు

చర్యలు చేపట్టాలి:ఎస్పీ

విశాలాంధ్ర-కడప : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఎంపిక చేసిన సిబ్బంది కి 'సెక్టార్ పోలీస్ ఆఫీసర్స్' శిక్షణ కార్యక్రమం శనివారం జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ స్థానిక ఉమేషచంద్ర స్మారక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత ఎన్నికల్లో నమోదయ్యి ట్రయల్ నడుస్తున్న కేసుల స్థితిగతులు, జిల్లాలో గుర్తించిన అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ వివరాలు, లైసెన్సుడ్ తుపాకులు, ఎన్‌బిడబ్ల్యుఎస్, గ్రామాలకు సంబంధించిన సమాచారం, చెక్ పోస్ట్స్, ఎన్ఫోర్స్మెంట్ చర్యలు మరియు ఇతర అంశాలను సమీక్షించి పలు సూచనలు తెలియచేసారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికా బద్ధంగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో సమాచార వ్యవస్థను మెరుగు పర్చుకొని సమస్యలు సృష్టించే వ్యక్తులను ముందస్తుగా గుర్తించి వారిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తుపాకుల లైసెన్సులను పరిశీలించాలన్నారు. సమిష్టి కృషి, సమన్వయంతో మద్యం, గంజాయి, నాటుసారా అక్రమ రవాణను నియంత్రించాలని, తరచూ కార్డన్ సెర్చ్ నిర్వహించాలన్నారు. చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలని, వాహనాల తనిఖీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎన్‌బిడబ్ల్యుఎస్‌ను ప్రత్యేక టీంతో త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రవీణ్ కుమార్, ఎస్.ఎస్.ఎస్. వి కృష్ణారావు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌కు పోయేకాలం దగ్గర పడే అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం

రాష్ట్రవ్యాప్తంగా అసంఘటిత కార్మికులు సమ్మె చేస్తా ఉంటే పట్టించుకోని ప్రభుత్వం- సగటు ఓటు బ్యాంకుతో ఓటమి తప్పదు

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-మదనపల్లి : రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 12 నుండి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ సీఐటీయూ సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లపై సమ్మె చేస్తా ఉంటే వారి సమస్యలు వినడానికి కూడా తీరిక లేకుండా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి పోయేకాలం దగ్గర పడే అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగిస్తూ జీవో నెంబర్ 2 ను విడుదల చేశారని ఇది చాలా దుర్మార్గపు చర్య అని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య విలేకరుల సమావేశంలో తెలిపారు. విలేకరుల సమావేశంలో గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్‌దేశమంతటా కరోనా అనే మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో దేశమంతా లాక్ చేసిన ప్రజలతోనే ఉండి బాలింతలకు శిశువులకు అండగా నిలబడిన అంగన్‌వాడీ వర్కర్ల కంటే బాలింతల మరియు పిల్లల అవసరాల గురించి ఎవరికీ ఎక్కువ అవగాహన ఉందని వారన్నారు. సమ్మెలో ఉన్న అంగన్వాడి కార్మికుల సంఘాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించడానికి బదులుగా ఎస్మా చట్టాన్ని ప్రయోగించి సమ్మెను అణిచివేయటానికి పూనుకోవటం అధికారం ఉందని కదా అని నియంతృత్వ పోకడకపోతే ప్రజా ఉద్యమాలు మరింత ఎగిసి పడతాయని ఆయన హెచ్చరించారు . రాష్ట్ర ప్రభుత్వం కూడా అంగన్వాడీ కార్మికుల సమ్మె హక్కు పై దాడి చేసి కార్మిక వ్యతిరేక ప్రభుత్వంగా, కార్మికద్రోహిగా చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్రంలో అధికారానికి రాకముందు నేను రాజన్న బిడ్డని రాజన్న రాజ్యం తెస్తానని మాట ఇస్తే మాట తప్పను మడమ తిప్పనని గొప్పలు చెప్పుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అసంఘటిత కార్మికులకు నేను అధికారంలోకి వస్తే జీతాలు పెంచుతానని వాగ్దానాలు ఇచ్చి నేడు ఆ వాగ్దానం అమలు చేయమంటే వారిపై ఎస్మా ప్రయోగించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అసంఘటిత కార్మికులు అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు, వీఆర్ఏలు , మధ్యాహ్న భోజన కార్మికులు ,స్కూల్ స్వీపర్స్, సమగ్ర శిక్షణ, వాలంటీర్లు శానిటేషన్, అగ్రిగోల్డ్ వారు ఇలా అనేక మంది రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలతో అడ్డుకుతూ ఉంటే అవి ఏమీ పట్టనట్టు ముఖ్యమంత్రి వ్యవహారం ఉందన్నారు. అసంఘటిత కార్మికుల సమ్మె చేస్తా ఉంటే వారికి మద్దతుగా నిలబడినటువంటి వారిని అసాంఘిక శక్తులతో పోల్చడం సిగ్గుచేటని, అసలు సిసలైన అసాంఘిక శక్తులు, దోపిడీదారులు జగన్మోహన్ రెడ్డి చుట్టూనే ఉన్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిన్న మొన్న పాలన మొదలుపెట్టిన రేవంత్ రెడ్డిని చూసేనా మోహన్ రెడ్డి నేర్చుకోవాలని హితోవు పలికారు.సంక్రాంతి పండుగ తర్వాత తిరిగి చర్చలు నిర్వహిస్తామని వాగ్దానం చేసి, అప్పటివరకు ఆగకుండానే ఏస్మ ప్రయోగించటం రాష్ట్ర ప్రభుత్వ కపట నీతికి నిదర్శనం. తక్షణమే అంగన్వాడీల పైన ఎస్మా ప్రయోగిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 2 ను రద్దు చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అసంఘటిత కార్మికుల ఆకలి ఘోషలో ఈ ప్రభుత్వం కొట్టుకొని పోతుందని ఆయన హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అసంఘటిత కార్మికులకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అనుబంధ సంఘాలు బాసటగా నిలుస్తాయని ఆయన అన్నారు.

ఆఫ్-స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు

భూసేకరణ వేగవంతం చేయండి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 1800 మెగావాట్ వీరబల్లి ఆఫ్-స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటుకు భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వీరబల్లి ఆఫ్-స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్ పంప్డ్ స్టోరేజ్ 1800 మెగా వాట్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు అంశంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు వీరబల్లి మండలంలో 616.56 ఎకరాలు, రామాపురం మండలంలో 59.35 సెంట్లు అవసరం అవుతాయని ప్రతిపాదిత ప్రాజెక్టు అధికారులు గుర్తించడం జరిగిందన్నారు. ప్రాజెక్ట్ భూముల నిమిత్తం ఇప్పటికే ఫారం ఏ2, ఫారం- సి లలో అనుమతులు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రాజెక్ట్ నిమిత్తం సేకరిస్తున్న భూములలో ప్రభుత్వ, డికేటి, పట్టా ల్యాండ్ లలో నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లు, ఆర్డీవోలను ఆదేశించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవని, సేకరిస్తున్న భూములకు చట్టపరిధిలో న్యాయమైన ధరను చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాజంపేట రాయచోటి ఆర్డీవోలు రామకృష్ణారెడ్డి, రంగస్వామి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి డిఈ సహదేవరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు, ఫారెస్ట్ అధికారులు, సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

ఏస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోకపోతే

కార్మికులే వైకాపా ప్రభుత్వానికి సమాధి కడతారు

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ్ నాయక్

విశాలాంధ్ర -సుండుపల్లె : కార్మిక వర్గాల కడుపు కొట్టేటువంటి ఏస్మా చట్టామ్ జిఓ నెంబర్ 2 ను వెనక్కి తీసుకోకపోతే కార్మిక వర్గాలను కలుపుకొని ఉద్యమాలను ఉదృతం చేస్తామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ శనివారం నాడు రాయచోటిలో ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలవ్యవధి నుండి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినప్పటికీ అందించలేదు కాబట్టే నిర్వాదిక సమ్మె కు పోవలసి వచ్చిందని ఆరోజు పాదయాత్ర చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన వెంటనే తెలంగాణ కన్నా అదనంగా వేయి రూపాయల జీతం పెంచి ఇస్తానని చెప్పి మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పడంతో పాటు కార్మిక వర్గాలను బెదిరింపులకు పాల్పడడం సమస్యలను పరిష్కరించకపోగా చర్చల పేరుతోటి కాలయాపన చేస్తూ ఏకంగా యస్మా చట్టాన్ని ప్రయోగించి బెదిరించడం సిగ్గుచేటు అన్నారు. అంగన్వాడీ లతోపాటు సర్వ శిక్ష అభియాన్ మున్సిపల్ కార్మికులు ముందు ఉపాధి హామీ సిబ్బంది ఆశా వర్కర్లు మీరు పెంచి పోషించిన వాలంటీర్ల సైతం సమ్మెలోకి వస్తారని హెచ్చరించారు. తాటాకు చెప్పట్లకు కార్మిక వర్గం భయపడదని ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోకపోతే కార్మికులే వైకాపా ప్రభుత్వానికి సమాధి కడతారని హెచ్చరించారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో రెండోదఫా

పులివెందులకు అవార్డు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షన్‌లో వరుసగా రెండోదఫా కూడా అవార్డు దక్కింది. నిన్నటి దినం న్యూఢిల్లీలో ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల్లో భాగంగా జాతీయ స్థాయి లో ఉన్న లక్షల్లోపు జనాభా గల మున్సిపాలిటీ స్థాయిలో పులివెందుల మున్సిపాలిటీకి వరుసగా రెండవ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ అవార్డ్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ పులివెందుల ప్రజలకు మౌలిక సదుపాయాలు విశాలమైన రోడ్లు డ్రైనేజీ సౌకర్యం ఆట స్థలాలు పార్కులు , పరిశుభ్రత విషయం లో అవార్డ్ దక్కడం గర్వంగా ఉన్నదని, ఇలాంటి ఎన్నో వినూత్నమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి , ఎంపి అవినాష్‌రెడ్డి కృషి మరువలేనిదన్నారు. పులివెందులను పరిశుభ్రంగా ఉంచడంలో తోడ్పడిన పులివెందుల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసి, ఈ అవార్డ్ రావడానికి కృషి చేసిన పారిశుధ్య సిబ్బందికి, ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు భవిష్యత్‌లో పులివెందులకి జాతీయ స్థాయిలో మరెన్నో అవార్డ్‌లు వస్తాయని, పులివెందుల నగరాన్ని ప్రపంచ స్థాయి లోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని తెలియచేశారు.

ఎరుపెక్కిన ఎర్రగుంట్ల

(మొదటి పేజీ తరువాయి) విప్లవ గీతాలు వారిలో ఉత్తేజాన్నిచ్చాయి. ప్రధానంగా కర్షకులు పడుతున్న కష్టాలను వివరిస్తూ పాలకులు అవలంబిస్తున్న నికృష్ట విధానాలపై కళాకారులు గేయాలు ఆలపించారు. ఆసాంతం ప్రదర్శనతో ఎర్రగుంట్ల ఎరుపెక్కింది. రైతులు, వ్యవసాయ కూలీలు ర్యాలీల్లో కదం తొక్కారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలిచ్చారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో తెలుగుదేశం పార్టీ రైతు విభాగం మల్లికార్జున, మండల పార్టీ బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి, చాంద్‌బాష, మల్లికార్జునరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి భవానీశంకర్, ఏఐటీయూసీ నాయకులు చాంద్‌బాష, మోహన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు లీలాకృష్ణ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడిలపై ఎస్మా ప్రయోగం దుర్మార్గమైన చర్య

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : అంగన్వాడి వర్కర్లపై జగన్ ప్రభుత్వం శనివారం జీవో నెంబర్ 2 తీసుకొని వచ్చి ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమైన చర్యని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య ఖండించారు.మీరు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించ నందు వల్లే వారు సమ్మెబాట పట్టారని ఆయన గుర్తు చేశారు. తప్పు తెలుసుకుని కార్మికుల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వం వారిపై యస్మా ప్రయోగించి ఇంత దుర్మార్గానికి ఒడిగట్టడం సబబు కాదని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ యొక్క పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలియజేశారు.జగన్ ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ను రెండును రద్దు చేసుకొని అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే అంగన్వాడి వర్కర్ల తో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా సమ్మెలో పాల్గొంటుందని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం తరఫున ఆయన హెచ్చరించారు.రాష్ట్రంలోఎన్నడూ లేని విధంగా ఏ ప్రభుత్వ హయాంలో కూడా ఇంత దారుణంగా కార్మికులు ఇబ్బంది పడలేదని ఆయన తెలియజేశారు.జగన్ నియంతృత్వ పోకడి మానుకోకపోతే రాబోయే ఎలక్షన్లలో భంగపడాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.ఎరిగిన నిత్యవసరాలకు అనుగుణంగా సమాన వేతనాన్ని ఇవ్వాల్సింది పోయి ఇచ్చే జీవితంలో కూడా యస్మాన ప్రయోగించి కోతలు పెట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన తెలియజేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఏ పౌరుడికి ఏ కార్మికుడికైనా నిరసన తెలిపే హక్కు ఉంటుందని ఇది తెలుసుకోవాలని వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సుండుపల్లెలో వైకాపాకు భారీ షాక్ తగలనుందా....?

పార్టీ మారే యోచనలో యర్రపురెడ్డి అజయ్ రెడ్డి

విశాలాంధ్ర -సుండుపల్లె : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పై విశ్వాసంతో రాజంపేట ఎమ్మెల్యేని గెలిపించడంలో యర్రపురెడ్డి అజయ్ రెడ్డి కుటుంబం పాత్ర, ఎంతో అని చెప్పొచ్చు, గెలిచిన తర్వాత గత నాలుగు సంవత్సరాలగా వారి పద్ధతులు నచ్చక పార్టీ పైన అభిమానంతో పార్టీకి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇవన్నీ తెలిసిన పార్టీ పెద్దలు తెలిసి తెలియనట్లు ఉండడంతో పార్టీ మారే యోజనలో యర్రపురెడ్డి అజయ్ రెడ్డి ఉన్నట్లు ఆయన అనుచరులు మాట్లాడుకోవడం గమనార్హం. యర్రపురెడ్డి అజయ్ రెడ్డి పార్టీ మారితే వైకాపాకు నియోజకవర్గంలో పెద్ద ఇష్టమే అంటున్నారు,పెద్ద సంఖ్యలో నాయకులు,సర్పంచులు,ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు వైకాపా పార్టీ అధికారంలో వున్నా నష్టపోయిన వారంతా 24 వ తేదీన పార్టీ మారతారని సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్నాయి. మండలంలో అత్యంత బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీలోకి యర్రపురెడ్డి అజయ్ రెడ్డిలాంటి పెద్ద నాయకులు తెదేపాలోకి చేరితే టీడీపీకి మరింత బలం చేకూరె అవకాశాలే ఎక్కువగా కనబడుతున్నాయి. యర్రపరెడ్డి అజయ్ రెడ్డిని వివరణ కోరగా ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులతో నియోజకవర్గం వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించిన తర్వాత నియోజకవర్గంతో పాటు మండల ప్రజల మాటే శిరోధారంగా నా నిర్ణయాన్ని వెల్లడిస్తానన్నారు.

భారతీయతను సాధించే విద్యావసరం

కేంద్ర కారాగ సూపరింటెండెంట్ నిత్య హిత ప్రకాష్

ఘనంగా ఐడిపిఎస్ వార్షికోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్యార్థులు భారతీయతను సాధించే విద్య అవసరమని కేంద్రకారాగర సూపరింటెండెంట్ నిత్యహిత ప్రకాష్ అన్నారు. శనివారం చిన్న చౌక్ లోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబం బాగుంటే జీవితాలు బాగుంటాయని పేర్కొన్నారు. కుటుంబమే మొదటి సంస్థని తెలిపారు. పుస్తకాల చదువులతో పాటు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం

ఉందని తెలిపారు. వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరిని గౌరవించాలని చెప్పారు. మంచి సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఎన్ వి టి సోలార్ సొల్యూషన్స్ ఎండి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ ఎంత అవసరమని, గురువులను గౌరవించాలని పేర్కొన్నారు. ఆహారాన్ని వృథా చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రముఖ న్యాయవాది సుధాకర్ బాబుజి మాట్లాడుతూ వ్యాపార మయమైపోయిన ప్రస్తుత విద్య వ్యవస్థలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిస్వార్ధ సేవలు అందించడం అభినందనీయమని చెప్పారు. గురువులు చెప్పే చదువు బాగా విని నేర్చుకుని భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని విద్యార్థులు గుర్తు ఎరగాలని తెలిపారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎం వివేకానంద రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారము మరువలేనిదని తెలిపారు కార్యక్రమంలో సుధీర్ కుమార్ రెడ్డి, ఇన్చార్జి సంధ్యారెడ్డి, ప్రిన్సిపల్ హరికృష్ణ, బీఈడీ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, మేనేజర్ ఓబుల్ రెడ్డి, జయచంద్ర, లక్ష్మయ్య, నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ విప్లవం: ఎమ్మెల్యే డా.సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలో సంక్షేమ విప్లవాన్ని తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ రామాంజనేయులుతో కలిసి పురపాలిక పరిధిలోని 10వ వార్డులో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడం ద్వారా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని వినతి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తమ ప్రభుత్వం అమలు చేస్తోందని గుర్తుచేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు లబ్ది చేకూర్చడం జరుగుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు కోకోకోలా గౌస్, పెన్నా రషీద్, జక్కు చెన్నకృష్ణారెడ్డి, గడికోట రశీద్, ఇస్మాయిల్, షర్ఫుద్దీన్, నిడిజువ్వి రాజారెడ్డి, కెవి సుబ్బారెడ్డి, మహ్మద్‌రఫీ, ఎరికల్‌రెడ్డి, దాసరి సురేంద్రారెడ్డి, మహ్మద్ ఆలీ, గఫూర్, ఆర్ఎస్ షాహీద్, మస్తాన్‌వల్లి, యూసఫ్, కరీముల్లా, మగ్బుల్ బాష, అస్తూబాయ్ బ్రదర్స్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు బాలకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గంగిరెడ్డితో పాటు పలు కుటుంబాలు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు.

అంగన్వాడీల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : అంగన్వాడీలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కొనసాగిన చరిత్ర లేదని, ప్రభుత్వ మొండి వైఖరి వీడాలని సిఐటియు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నాగ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సమ్మె 26వ రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ ఎదుట 24 గంటల నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలను నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ల సాధన కోసం 26 రోజులుగా సమ్మె చేస్తున్నామని ప్రభుత్వం మాత్రం సమ్మెను ఏవిధంగానైనా విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించడం శోచనీయమన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతూనే మరోవైపు అన్ని సమస్యలు పరిష్కరించాం అయినా సమ్మె చేస్తున్నారని అంగన్వాడీలపై తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు. హామీలు అమలు చేయకుండా ఎస్మా ప్రయోగిస్తామని భయాందోళన గురి చేయడం సబబు కాదన్నారు. ప్రభుత్వ తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా వెనుకడుగు వేసేది లేదని ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుని హామీలను సాధించుకుంటామని పేర్కొన్నారు. ఎస్మా ప్రయోగించుకెందుకు తీసుకుని వచ్చిన జీవో నంబర్ 2 ప్రతులను దగ్ధం చేశారు. దీక్షలో అంగన్వాడీలు వారి పిల్లలు కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి, అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి అంజనీదేవి, నాయకురాలు దీప, వసుంధర, వినీల, రమా, పోలమ్మ, వరలక్ష్మి, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూన్ కా రిస్తా సంస్థ వారి

క్యాలెండర్ ఆవిష్కరించిన అఫ్జల్ ఖాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఎస్బిఐ కాలనీ లోని "పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్ " నందు కూన్ కా రిస్తా అధ్యక్షుడు తారీక్ అలీ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ను కడప అసెంబ్లీ నియోజవర్గ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్, హరుణ్ గ్రూప్స్ ప్రొప్రైటర్ అహ్మద్ భాషా ఆవిష్కరించారు. అనంతరం అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ కేకేఆర్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేదరిక నిర్మూలనకు, సొసైటీలో మంచి గౌరవం దక్కాలన్నా, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నా అది ఒక చదువుకు మాత్రమే సాధ్యపడుతుందన్నారు. దయచేసి ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉన్నత స్థానంలో నిలవాలి అన్నారు. తల్లిదండ్రులకు, ప్రాంతానికి మంచి పేరు, ప్రఖ్యతలు తీసుకురావాలన్నారు. ఉన్నత శిఖరాలు చేరుకున్నాక నీతి, నిజాయతీగ ఉండటం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్,గౌరవ కార్పొరేటర్లు చాక్లెట్ గౌస్, మాజీ కార్పొరేటర్ పవర్ అల్తాఫ్, వివిధ పార్టీల నాయకులు నజీర్,షైక్ సమీ, పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యం వల్లే కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాష్ట్రంలో పట్టణాలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర సర్కార్ మరిచిపోయిందని, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చేతనే మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పెట్టారని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు తెలిపారు. శనివారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో నాలుగవ రోజు సందర్భంగా రాయచోటి మున్సిపాలిటీలో ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేతగాని తనం వల్లే రాష్ట్రంలో చిరు ఉద్యోగులు రోడ్లమీదకు వచ్చి సమ్మెలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి శ్రీనివాసులు, సురేష్ కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి బి.వి.రమణ, కేశవరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ విడుదల చేయాలి

టీడీపీ నేత రవీంద్ర రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ విడుదల చేయాలని టీడీపీ నేత దోడియం మల్లెల రవీంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం విశాలాంధ్ర ప్రతినిధి తో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పాదయాత్ర లో ప్రతిపక్షంలో వున్నప్పుడు అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్,ఏటా డిఎస్సీ నిర్వహిస్తానని నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చారని తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాల 8 నెలలు అవుతున్న ఒక్క డిఎస్సీ కూడా విడుదల చేయలేదని ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతున్నది అన్నారు.ఇప్పటికే రాష్ట్రంలోని యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు, రాష్ట్రాలకు, గల్ఫ్ లాంటి దేశాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 25,000 పోస్టుల లో డిఎస్సీ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో నియంతలగా వ్యవహరించిన ప్రభుత్వాన్ని నిరుద్యోగులు సాగనంపారని గుర్తుకు చేశారు.అదే తరహాలో ఇక్కడ కూడా ఎన్నికలు రాబోతున్నాయని ఇక్కడ ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వకుంటే ఇక్కడ కూడా అధికార మార్పిడికి నిరుద్యోగ యువత సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

విద్యార్థులు సమాజ సేవకు పాటుపడాలి

ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విద్యార్థిని విద్యార్థులు సమాజ సేవకు పాటుపడాలని ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి కోరారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ ఆధ్వర్యంలో దత్తత గ్రామం సమతానగర్ ఎలిమెంటరీ స్కూలు లో శనివారం చేపట్టిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సమాజంలోని వివిధ రకాల సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే ప్రధాన భాధ్యత విద్యార్థులపై ఉందన్నారు.మై భారత్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకోవాలన్నారు.ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమం ద్వారా ఎలిమెంట్రీ స్కూల్ కు రోడ్డు వేశారు.రోడ్డు వెంబడే మరియు స్కూల్ పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటడానికి గుంతలు తవ్వారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై.నరసింహామూర్తి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

2024 ఎన్నికల తరువాత వైసీపీ ఖేల్ ఖతం

టీడీపీ మండలాధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం వైసీపీ ఖేల్ ఖతమని జగన్ దుకాణం బంద్ చేసుకోవాలని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి అన్నారు. శనివారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ ఆదివారం ఒంటిమిట్టకు రాజంపేట అసెంబ్లీ ఇన్‌ఛార్జి టీడీపీ ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు వస్తున్నారని ఈ కార్యక్రమం బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొంటారని గజ్జల నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని టీడీపీ కార్యకర్తలు, నాయకులు, మండల క్రమస్థాయి సిబ్బంది, బూత్ కన్వీనర్లు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. వైసీపీ గెలిచినప్పుడు ఏ నాయకుడు రాలేదని ఇప్పుడు నాయకులందరు టీడీపీ టికెట్ కావాలని క్యూ కడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని కష్టానికి నష్టానికి చెంగల్‌రాయుడు ఉన్నారన్నారు. చెంగల్‌రాయుడు రాజంపేట ఎమ్మెల్యేగా రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలవడం తథ్యమని ఆయన జోష్యం చెప్పారు.

జగన్ అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రజలు నమ్మి అధికారం ఇస్తే, వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తే, వైసిపి నేతలు లిక్కర్, మైనింగ్, భూ మాఫియాలలో కూరుకుపోయారని ఆయన విరుచుకుపడ్డారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని, మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు.ప్రజలకు ఏమి మేలు చేశారని, సాధికార బస్సు యాత్ర చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, కార్పొరేషన్ల ద్వారా వరగబెట్టింది ఏమీ లేదని, ప్రజలను మభ్య పెట్టడానికే అన్నారు. జగన్ వ్యవహార శైలితో ఆ పార్టీ ఎమ్మెల్యేలు 40 నుంచి 50 మంది పార్టీ వీడే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రానికి పట్టిన సైకో విముక్తికై టీడీపీ అధినేత చంద్రబాబు రా కదలిరా పిలుపు నిచ్చారని, 25 రోజులు, 25 పార్లమెంట్ స్థానాల్లో చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే యువనేత లోకేష్ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తారని, కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్న, ఒక్కొక్కరికి ఏడాదికి రూ, 15000. 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ, 1500 అందివడంతో పాటు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చి, మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించబడుతుందని మేనిఫెస్టో పథకాలను వివరించారు. ఎన్నికల్లో టిడిపి విజయ దంకా మ్రోగించడం

విశాలాంధ్ర 2024 డైరీని ఆవిష్కరించిన పార్లమెంట్ అధ్యక్షులు

విశాలాంధ్ర -రాజంపేట: విశాలాంధ్ర 2024 డైరీని రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు శనివారం తన కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశాలాంధ్ర దినపత్రిక అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. 2024 క్యాలెండర్ తో పాటు డైరీని చాలా అద్భుతంగా ముద్రించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో విశాలాంధ్ర మరింత దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, సర్పంచ్ కోటయ్య నాయుడు, మాజీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

ఉచిత షుగర్ పరీక్షలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మదర్ థెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రయాన్స్ హాస్పిటల్ సహకారంతో సమస్త వ్యవస్థాపకులు రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి సంస్థ మేనేజింగ్ ట్రస్ట్ గిరి ప్రణీత్ రెడ్డి ఉచిత షుగర్ పరీక్షల క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాల వ్యాధి అయినటువంటి షుగర్ ఎంత అనే విషయాన్ని తెలుపుటకు షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఇకపై పలు గ్రామాలలో పలుచోట్ల మా హాస్పిటల్ తరపున షుగర్ టెస్టింగ్ క్యాంపులు చేస్తామని ఈ క్యాంపులో 218 మంది కి టెస్టింగ్ చేశామని వారికి జాగ్రత్తలు సూచిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కల్వకూరి రమణ, గ్రామీణ బ్యాంక్ అధ్యక్షులు వెంగళరెడ్డి, వైస్ ఎంపీపీ రాజశేఖర్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సంస్థ సభ్యులు భాష, ప్రశాంత్, శ్రీను పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట లోని ప్రభుత్వ బాలికల పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ సంస్థ క్యాలెండర్ డైరీ మరియు గోడపత్రం తో కూడిన క్యాలెండర్ను ఆప సంస్థ జిల్లా అధ్యక్షులు నరసింహులు సారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి గారి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు పోతుకుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ దేశ స్థాయిలో ఉపాధ్యాయులు లెక్చరర్స్ మరియు ప్రొఫెసర్ సమస్యల పైన జాతీయ విలువలకు కట్టుబడి పోరాడుతున్న ఏకైక సంస్థ ఏ బి ఆర్ ఎస్ ఎం సంస్థని దాని అనుబంధంగానే వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పని చేస్తున్నటువంటి సంస్థ లో భాగంగా మన ఆంధ్రప్రదేశ్లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పేరుతో పనిచేస్తున్న జాతీయ భావాలు జాతీయ విలువలతో కూడిన సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అందరికంటే ముఖ్య మని, అటువంటి ఉపాధ్యాయుల్లో విలువలను పెంపొందించడానికి ఈ సంస్థ పని చేస్తున్నదని అటువంటి సంస్థలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కూడా చేరి దేశ ఉన్నతి స్థాయికి ఎదగడానికి తమ వంతు పాత్ర పోషించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

జగనన్నకు ధన్యవాదాలు :మండల కన్వీనర్

విశాలాంధ్ర -సుండుపల్లె : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి,వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డికి మరోసారి ఎంతో నమ్మకముతో ఎమ్మెల్యే టికెట్ ప్రకటించినందుకు రాజంపేట నియోకవర్గం ప్రజల తరపున మండల కన్వీనర్ పి.రామస్వామి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

In the Court of the Hon ble Principal District Judge, Kadapa.

M.V.O.P. No . 517/2022

Balellugari Bharath, S/o. Pullaiah, Aged about 16years, minor, Rep. by his father as a natural guardian, B. Pullaiah. -Peterioner.

Vs.

Mega Distilleries, M.S. Eagle Distilleries, Rep. by its proprietor, M. Ananda Reddy, Owner of the Allwyn Bearing No. AP04-V-3876, D.No. 13|2-10, 2nd Floor, DNR Towers, Kotireddy Circle, Kadapa City and District.

-Respondent No. 1

NOTICE

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా నా మైనరు కొడుకుకు, ప్రతివాదియొక్క ఆల్విన్ లారీ ఆక్సిడెంటులో కలిగిన గాయములకుగాను, వాది, పై ప్రతివాదిపైన దాఖలు చేసిన పిటీషను వాయిదా 19.01.2024వ తేదీన ఉన్నది. కావున పై ప్రతివాది 19.0 2024 !3వ తేదీ ఉదయం 10.30 గంటలకు వకిలు ద్వారా గాని లేక ఖుద్దున గాని పై కోర్టునందు హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలయును. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును

యం. రామాంజనేయ రెడ్డి,
టి. శ్రీనివాసులు రెడ్డి,
అడ్వకేట్స్, కడప.

ప్రకటన

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురము గ్రామములో వెలసియున్న శ్రీ గంగమ్మ దేవతా దేవస్థానమునకు సంబంధించి జాతర సందర్భంగా అనగా తేది 10/03/2024 నుండి 12/03/2024 తేది వరకు 3రోజులు ఈ క్రింద తెలుపబడిన పనులకు సంబంధించి కొటేషన్స్ తేది 18/01/2024 లోపల దేవస్థానము కార్యాలయములలో అందజేయవలసినదిగా తెలియపరచడమైనది.

వ.సం	పని యొక్క వివరములు	పని చేయవలసిన దినములు
01.	దేవస్థానములో కరెంటు అలంకారములు మరియు శ్రీ అమ్మవారి అలంకరణలతో రెండు ఫోటోలు	10/03/2024 నుండి 12/03/2024
02.	దేవస్థానము చుట్టు మరియు దేవస్థానము లోపల పైపుల పందిరి(చలువ పందిరి)	10/03/2024 నుండి 12/03/2024
03.	క్యూలైను, బారికేడ్స్ మరియు అన్ని డిపార్ట్‌మెంట్లకు సంబంధించి కేంద్రముల వద్ద షామియానాలు, బారికేడ్స్, టేబుల్స్, కుర్చీలు మరియు వంట పాత్రలు ఏర్పాటు చేయుట	10/03/2024 నుండి 12/03/2024
04.	దేవస్థానము నందు పూల అలంకారములు	10/03/2024 నుండి 12/03/2024

సామాల నరసింహారెడ్డి
చైర్మెన్
సెల్: 8099990044

ఇట్లు
చమర్తి రవీంద్రరాజు
కార్యనిర్వహణాధికారి
సెల్: 9398662648

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి:సుగవాసి

విశాలాంధ్ర-రామాపురం: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం. మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డిలు అన్నారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ కొండవాండ్లపల్లి లో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవినీతి ప్రభుత్వంగా మారిందని అవినీతిపైన ఉండే శ్రద్ధ అభివృద్ధి పైన లేదని వారు ఆన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆయన అన్నారు. తన తండ్రి పాలకొండ రాయుడు ద్వారకనాథరెడ్డి తండ్రి రామసుబ్బారెడ్డి లు సన్నిహితులని అన్నారు ఎమ్మెల్యేగా గెలిచి సొంతకూటికి వచ్చారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.గత ఎన్నికల్లో ఓడిపోయింది టిడిపి ప్రభుత్వం కాదని ప్రజలే ఓడిపోయారని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాలు మైనార్టీ అని కూడా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. రాయచోటి బస్టాండును తమ తండ్రి ఆయాంలోనే ద్వారకనాథరెడ్డి తో కలిసి బస్టాండ్ శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అవినీతి దౌర్జన్యం .ఇసుక మాఫియా. మందు మాఫియా. గ్యాంగ్ లీడర్లన. భూకబ్జాలు. ఎక్కువగా వైసీపీ వైసీపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ తన సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాలివీడు మండలం మాజీ ఎంపీపీ ప్రభాకర్ నాయుడు. వెంకటాం రెడ్డి. సుభాన్. ఇర్ఫాన్. బాషా ఖాన్. మహమ్మద్ రఫీ. శ్రీనివాసులు. ప్రవీణ్ కుమార్ రెడ్డి. రామచంద్ర. కిరణ్ కుమార్ రెడ్డి. రేఖం ఆంజనేయులు. రేఖం శివయ్య. ఖలీల్ భాష. కిరణ్ నర్సారెడ్డి. నాగిరెడ్డి. శంకర్ వెంకట రమణ పెంచల్ రెడ పాల్గొన్నారు.

ఎస్టీయుకు అభినందనలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎస్టీయు ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్టీయు వజ్రోత్సవాల ముందస్తు వేడుకల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణకై రాష్ట్రవ్యాప్తంగా లక్ష మొక్కలు నాటాలనే రాష్ట్ర సంఘం పిలుపునందుకుని ఎస్టీయు ఏపీ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 75 మొక్కలు నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పొరేషన్ బాలుర ఉర్దూ ఉన్నత పాఠశాల, కడప, నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా సమగ్ర శిక్షా ఏపీసీ అంబవరం ప్రభాకర్ రెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కే పుష్పలత, ఎస్టీయు రాష్ట్ర అధనపు ప్రధాన కార్యదర్శి కె.బాలగంగిరెడ్డి జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ భాషా మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి మరియు బి.రవిశంకర్ రెడ్డి,చింతం రామచంద్రారెడ్డి, చల్లా విశ్వనాథ రెడ్డి, చెన్నకేశవ రెడ్డి, యస్.సాజిద్, మహబూబ్ భాషా యల్.జయరాం మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్మశాన భూమి కబ్జా

విశాలాంధ్ర-రామాపురం : కర్నూల్ -చిత్తూరు 40వజాతీయ రహదారిలోని అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గువ్వలచెరువు గ్రామం సర్వేనెంబర్ 97లో 0-61 సెంట్లుభూమి స్మశానంలో(పట్టా భూమి) ఉంది. ఈ భూమిని ఆ గ్రామ వైసిపి సర్పంచ్ భర్త శివయ్య ఆయన అన్నదమ్ములు పేరుమీద స్మశానసలాన్ని రిజిస్టర్ చేసుకొని భూకబ్జా చేశారని శనివారం స్మశాన పరిధిలో హిందూ ముస్లింలు ధర్నా చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్మశాన సలాం 13 / 5 1943లో 0-62 సెంట్లు భూమిలో లో మదాసు పట్టాభిరామయ్య. వారి వద్ద గువ్వల ముస్లిం గ్రామస్తులు మకాన్ నన్నేమియా. అబ్దుల్ రెహ్మాన్. ఫతే. అహ్మద్. తదితరులు కొన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ముస్లింలు దహన సంస్కారాలకు వాడుకుంటున్నారు. ఈ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు. ఈ స్థలాన్ని ఇటీవల ఆ గ్రామ సర్పంచ్ భర్త శివయ్య ఆయన సహదేవయ్య మురళీకృష్ణ విజయ రాఘవులు. మల్లికార్జున. బండారు సుభాషిని పేర్లన 14/ 12/ 2023 డాక్యుమెంట్ నెంబర్లో 4572/ 23 లో వారి పైన రిజిస్టర్ చేసుకున్నారు. తన తమ్ముళ్ల పైన సహదేవయ్య మురళీకృష్ణ విజయరాగవులు మల్లికార్జున సుభాషిని వీరిపై స్మశాన తలాన్ని రిజిస్టర్ చేయించుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వైసిపి నాయకులు ఎక్కడ చూసినా ఎక్కడ ప్రభుత్వ స్థలాలు ఉంటే వంకల్లో వాగులు, కొండలు కూడా కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముబారక్. కో ఆప్షన్ జిలాని భాష. మాజీ ఫైరోజ్. అజాం. భాష . జమ్రుత్.శంషీర్ .గంటా. మహబూబ్ బాషా. జాఫర్ ఖాన్. శ్రీనివాసులు .ఆర్ఎంపీ డాక్టర్ రమణ. నియతుల్ల. సబ్జాన్. ఖదీర్ .గౌస్ .హిందూ ముస్లింలు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

టీడీపీ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని టిడిపి నియోజికవర్గ ఇంచార్జ్ డాక్టర్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బాగంగా ఆయన శనివారం ఉదయం పాతమార్కెట్, శివాలయం సెంటర్ పరిసర ప్రాంతాలలో మరియు సాయంత్రం 3వ వార్డులోని రాంనగర్‌లో ప్రచారం నిర్వహించి కరపత్రాలను అందచేశారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అన్ని వర్గాల వారిని దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోను ప్రకటించడం జరిగిందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అందచేస్తామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అందిస్తామన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా టికెట్‌లేని ప్రయాణం అని, అలాగే నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

వైభవంగా పుష్ప రథోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: కాలజ్ఞాన విరచితులైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ధర్మపత్ని శ్రీమాత గోవిందమాంబ మహాదేవి దివ్యానుగ్రహముతో వారి కుమారులైన రాజశ్రీ గోవింద స్వాములవారి ధర్మపత్ని శ్రీమాత గిరిమాంబ దంపతులకు జ్యేష్ఠ పుత్రికగా జన్మించిన పరమేశ్వరి స్వరూపిణి యోగనిష్ఠరిష్ఠిణి జగన్మాతయ నిఖ్యాతిగాంచిన శ్రీశ్రీ ఈశ్వరిదువి పవిత్రమైన సూది నమైనవాగర్గశిర బహుళనవమి అమ్మవారికి ప్రత్యేకంగా ఆలయ మఠాధిపతులు శ్రీవీరశివకుమార్ స్వామి ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగానే అమ్మవారి ఉత్సవాలు ప్రత్యేకంగా మార్గశిర బహుళనవమి ఈశ్వరిమహాదేవి సజీవసమాధి నిష్ఠ వహించిన పవిత్ర సుదినము కావడంతో అమ్మవారికి ప్రత్యేక మహిళల ద్వారా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం డైరెక్టర్ పావులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కక్కయ్య మఠం విశ్వకర్మ విరాట్ భవణం నుండి బ్రహ్మంగారి ఆలయం ఈశ్వర్‌దేవి ఆలయం వరకు భారీ ర్యాలీతో మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో పుణ్యస్త్రీలతో కలిసి ఉత్సవాలు అమ్మవారికి కుంకుమ పట్టువస్త్రాలు, శిరసా లతో అందచేశారు. అనంతరం శనివారం జలజ నుండే అమ్మవారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు, ప్రాతకాల పూజవిధులు గుడి ఉత్సవం, కోలాటాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రత్యేకంగా ఏర్పాటుచేవారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహకుల అధికారి జగన్‌మోహన్ రెడ్డి పర్యవేక్షణలో భక్తులకు ప్రత్యేకంగా చలువపందిళ్ళు, విద్యుత్‌దీపాలతో అలంకరిస్తారు. ఈ అమ్మవారి ఆరాధనకు పుష్ప అలంకరణ దాతలు శ్రీమతి శిల్పా శ్రీకాంత్ బెంగుళూరు వాసులు, ఆదివారం మార్గశిర బహుళ ఏకాదశి పూర్వ మఠాధిపతులు రాజశ్రీ వీరబ్రహ్మయ్య ఆచారి స్వామి వారి ఆరాధనోత్సవాలు, సుప్రభాతసేవలు, అభిషేకాలు బిల్వదళార్చన గురుపూజ విధులు, మధ్యాహ్నం ద్వారాపూజ నైవేద్యము, నీరాజనలు, తీర్థప్రసాద వినియోగం, రాత్రికి గ్రామోత్సవం కార్యక్రమాలను ప్రత్యేకంగ ఏర్పాటుచేశారు. ఈ మహోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈశ్వరిదేవి గృహ భారీ ర్యాలీతో మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో, డప్పులతో అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

ఇంటింటా శ్రీరామ అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర- రామాపురం: అయోధ్య రామాలయం నుంచి నుంచి వచ్చిన అక్షింతలను మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీలోని శనివారం శ్రీరాముని అత్యంత లను ఇంటింటా పంపిణీ చేసినట్టు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు అంజనారెడ్డి .మండల అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి . అన్నమయ్య జిల్లాఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న రామాలయం ప్రారంభం కానున్న సందర్భంగా రామాపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోని ప్రతి ఇంటింటికి అచ్చింతలు పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ అన్నమయ్య జిల్లా బజరంగ్దళ్ రెడ్డి వీరారెడ్డి. కార్యదర్శి బి ధర్మయ్య. దామోదర్ నాయుడు. వెంకటరెడ్డి. కార్యకర్తలు సభ్యులు పాల్గొన్నారు.

పత్రికుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్సార్ జిల్లా ఖాజీపేటలో ఆదివారం నిర్వహించనున్న పత్రి సంక్షేమ సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటలకు కడప జిల్లా ఖాజీపేట లోని టి.టి.డి కళ్యాణ మండపం నందు సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు పెద్ద పోతుల హనుమంతు రాయుడు, గౌరవ అధ్యక్షులు చిన్న ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారన్నారు. సమావేశం లో ప్రజలు పెద్దల అభిప్రాయాలు తీసుకొని కడప జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. .జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి,కోశాధికారి,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,జిల్లా సభ్యులను ఎన్నుకుంటారని తెలిపారు.అలాగే రాష్ట్ర జిల్లా కమిటీలకు భవిష్యత్ కార్యక్రమాలను పెద్దలు తెలియ జేస్తారని సునీల్ తెలిపారు. రాజకీయాల్లో సంఘం పాత్ర,రాబోయే రోజుల్లో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు , చట్ట సభల్లో ప్రాధాన్యం పైన చర్చించి తదుపరి కార్యాచరణ ప్రణాళికను సిద్ధంచేస్తామని వెల్లడించారు. పత్రా కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు.

అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గం: జనసేన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నాడు ముఖ్యమంత్రి చేపట్టిన పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ, న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించాలంటూ 12 డిసెంబర్ 2023 నుండి నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్ వాడీలపై అరాచక వైసీపీ ప్రభుత్వం ఎస్మాప్రయోగించడం దుర్మార్గమని జనసేనపార్టీ సీనియర్ నాయకులు గంధంశెట్టి దినకర బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తన ఛాంబర్ వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ నెంబర్ 2తో అంగన్ వాడీలను ప్రభుత్వం అత్యవసర సేవల్లోకి తీసుకురావడం దుర్మార్గమన్నారు. 26 రోజులుగా అంగన్ వాడీలు నిరవధిక సమ్మె చేస్తుంటే సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వానికి తగదన్నారు. అంగన్ వాడీల ఆత్మగౌరవానికి, ముఖ్యమంత్రి అహంకారానికి మధ్య జరుగుతున్న యుద్ధంలో అంతిమ విజయం అంగన్ వాడీలదేనన్నారు. 26 రోజులు తర్వాత అంగన్ వాడీలు ప్రభుత్వ ఉద్యోగులని ముఖ్యమంత్రికి ఇప్పుడు గుర్తొచ్చిందా అని తీవ్రంగా విమర్శించారు. అంగన్ వాడీలు చేపట్టే ఎలాంటి ఉద్యమాల కైనా జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

మీ పిల్లల్లో టాలెంట్ ఉందా? వెంటనే వీడియో తీసి పోస్ట్ చేయండి.. జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం!

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త కార్యక్రమాలు అందించడంలో ముందుండే జీ తెలుగు ప్రతిభావంతులను ప్రోత్సహించడంలోనూ తన పాత్ర పోషిస్తుంది. జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణావకాశం. మీ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోంది. మీ పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశం. ప్రపంచవ్యాప్తంగా వివిధ నేపథ్యాలు, జీవనశైలిలో ఎదుగుతున్న ప్రతిభావంతమైన పిల్లలను గుర్తించే లక్ష్యంతో జీ తెలుగు ఛానల్ ఈ అవకాశాన్ని అందిస్తోంది. జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్ పై మెరిసే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మీరు చేయాల్సిందేంటంటే.. పిల్లల్లోని టాలెంట్ని ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను DramaJuniorsS7Auditions. Zee5.comý పోస్ట్ చేయాలి. లేదా 9100054301 dramajuniorsseason7@gmail.com వి 5 కూడా పంపించవచ్చు. లిప్ సింక్ ఉన్న వీడియోలు పరిగణనలోకి తీసుకోబడవని గమనించాలి.

జాతీయస్థాయి పోటీలకు విద్యాధరి విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల విద్యాధరి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శాంఖరి విద్యార్థిని జాతీయస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల సీఈవో భానుప్రకాష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ డిసెంబరు 31 నుంచి జనవరి3వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్లో నిర్వహించిన అంతర్ రాష్ట్ర అండర్-14 బాలికల హాకీ టోర్నీలో శాంకరి ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున పాల్గొన్నారన్నారు. ఈ పోటీలో శాంకరి అత్యుత్తమ ప్రతిభ చూపడంతో జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక చేశారన్నారు. తల్లిదండ్రులలో తల్లి చాయాదేవి గృహిణిగా, తండ్రి రవికాంత్ హోమ్గార్డుగా పనిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థిని శాంకరి జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక కావడంతో పట్ల భానుప్రకాష్తో పాటు కరస్పాండెంట్ నాగరాజు, ప్రిన్సిపల్ జాకీర్హుసేన్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తంచేసింది. జాతీయస్థాయిలో కూడా ప్రతిభచాటాలని వారు ఆకాంక్షించారు.

జెసి దివాకర్రెడ్డి, తులసిరెడ్డిల రాజకీయ చర్చలు

విశాలాంధ్ర-వేంపల్లె: టీడీపీ సీనియర్ నేత జెసి దివాకర్రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత తులసిరెడ్డిలు రాజకీయాలపై చర్చించారు. తాడిపత్రిలో శనివారం జరిగిన వివాహ వేడుకలకు వారు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో దివాకర్రెడ్డి ఆహ్వానం మేరకు తులసిరెడ్డి ఆయన ఇంటిలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర రాజకీయాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ తీరు తదితర అంశాలపై వారిరువురు సుదీర్ఘంగా చర్చించారు. జగన్ తీరు ప్రజలకు నచ్చలేదన్న విషయాన్ని వారు పరస్పరం మాట్లాడుకున్నట్లు తెలిసింది. తులసిరెడ్డి వెంట ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, అమర్నాథరెడ్డి, ఉత్తన్న తదితరులు ఉన్నారు.

వైసిపి అరాచక పాలనను అంతమొందించేందుకు కదలి రావాలి:బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: వైసిపి అరాచక పాలనను అంతమొందించేందుకు రాష్ట్రాన్ని సైకో జగన్ నుంచి కాపాడుకునేందుకు టిడిపి రాష్ట్రంలోని 22 పార్లమెంటు స్థానాల్లో ఈనెల 29 వరకు చేపట్టనున్న "రా ..కదలి రా .."అనే కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన నాయకులు మేధావులు భారీ ఎత్తున హాజరై ప్రజలను, ఓటర్లను చైతన్యవంతులు చేయాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవ,,శ్రీ బత్యాల చంగల్ రాయుడు పిలుపునిచ్చారు. శనివారం రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ లో ఉన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ కులాల పేరుతో జగన్ రెడ్డి ప్రజలను విడగొట్టి మళ్ళీ సీఎం కుర్చీ ఎక్కాలని చూస్తున్నాడని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని, ప్రభుత్వ ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా పిల్ల సైకోలు కబ్జాలు చేస్తున్నారని, బీసీలు ఎస్సీలు ఎస్టీలు దగాపడ్డారని చివరకు మన అక్క చెల్లెమ్మలకు మాన ప్రాణాలకు ఈ ప్రభుత్వంలో భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ఓట్లు వేసి సీఎం ను చేయాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్ల పైబడిన మహిళలకు ఆడబడ్డ నిధి కింద నెలకు 10 వేలు, తల్లికి వందనం కింద ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ ఒక్కొక్కరికి 15000 చొప్పున అందజేస్తామని హామీ ఇచ్చారు.దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందజేసి మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చేంతవరకు నెలకు 3000 ఇస్తూ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలను ఫిలప్ చేస్తామని చెప్పారు. రైతన్నలకు పెట్టుబడి సహాయంగా ఏడాదికి 20000 లు, ప్రతి ఇంటికి శుద్ధి తాగునీరు టాప్ కనెక్షన్, పేదలకు ఆదాయం ఐదేళ్లలో రెట్టింపు చేసి వారిని సంపన్నులు చేయడం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, డాక్టర్ సుధాకర్, మందా శ్రీనివాసులు, సంజీవరావు, డి ఆర్ ఎల్ మనీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కఓఆర్ఎం కాలేజీలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని స్థానిక కేఓఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ఫైనల్ ఇయర్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థిని వేమ కీర్తన జె ఎన్ టి యు యూనివర్సిటీ, అనంతపురం ఉమెన్స్ హ్యాండ్ బాల్ టీంకి సెలెక్ట్ అయ్యారు. ఈ ఉమెన్స్ హ్యాండ్ బాల్ టీం త్వరలో కేరళ యూనివర్సిటీ ప్రాంగణములో జరగబోయే నేషనల్ లెవెల్ టోర్నమెంట్ ఆడనున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ లిఖితా రెడ్డి జెఎన్టియు హ్యాండ్ బాల్ టీంకి సెలెక్ట్ అయిన వేమ కీర్తనను అభినందిస్తూ తమ కళాశాల చదువుతోపాటు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే క్రీడలను అన్ని విధాలుగా సపోర్ట్ చేస్తున్నట్లు తెలియ చేశారు. ప్రిన్సిపల్ జి లావణ్య, ఫిజికల్ డైరెక్టర్ విక్రమ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు త్వరలో నేషనల్ టోర్నమెంట్లో ఆడబోయే వేమ కీర్తనకు అభినందనలు తెలియజేశారు.

విధ్వంసకర పాలన విముక్తి బాబుతోనే సాధ్యం

బీసీల ఆత్మగౌరవం టిడిపితోనే చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: విధ్వంసకర పాలన విముక్తి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం రాజంపేట పార్లమెంటు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ 12 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ రోడ్లు బాగాలేవని,పోలవరం పూర్తి కాలేదని,రాజధాని అమరావతి దేవుడెరుగని అన్నారు.బటన్ నొక్కుతూ సంక్షేమ రాష్టం అని చెప్పుకొంటున్న జగన్ రెడ్డి సంక్షేమం రూపంలో పేదలకు డబ్బులు పంచి అంతకు పది రెట్లు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారని ఆరోపించారు.సంక్షేమం పేరుతో పెట్రోల్,డీజిల్,విద్యుత్తు, నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటేలా చేసి పేదలను దోచుకుంటున్నారని తెలిపారు.టీడీపీ చేపట్టిన భవిష్యత్తుకు భరోసా కార్యక్రమం ద్వారా పూర్ టూ రిచ్ నినాదంతో ప్రతి ఒక్కరికి ఆర్థిక,సామాజిక భద్రత కల్పిస్తూ భరోసా పత్రాలు అందజేస్తున్నామని,ఈ కార్యక్రమం కోసం ఇంటింటికీ వెళ్ళినప్పుడు పెరిగిన నిత్యావసర ధరలు గురించి ప్రజలు ఏకరువు పెడుతున్నారన్నారు.నేను విన్నాను - నేను ఉన్నాను అంటూ జగన్ రెడ్డి మాయమాటలు చెప్పి బీసీలతోపాటు అన్ని వర్గాల ప్రజలను అనగదొక్కారని తెలిపారు.చంద్రబాబు నాయుడు "జయహో బీసీ" కార్యక్రమం ద్వారా ప్రతి మండలం, నియోజకవర్గంలోనూ బీసీ ల కోసం కార్యక్రమాలు నిర్వహించి వారికి భరోసా కల్పించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు.అప్పుల పాలైన రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు, దుర్మార్గ,దౌర్జన్యపు పాలన నుంచి విముక్తి కలిగించేందుకు రాష్ట్ర ప్రజలు చంద్రబాబును రా..కదలిరా అంటూ ముక్త కంఠంతో ఆహ్వానిస్తున్నారని,100 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ఈసందర్భంగా జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు, సర్పంచ్ కోటయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో భాగవత పఠనం

విశాలాంధ్ర-పులివెందుల: అనంత జిల్లా తాడిపత్రి నియోజకవర్గం యల్లనూరు మండలం కల్లూరు గ్రామంలో భాగవత సమాజం ఆధ్వర్యంలో భాగవత పఠనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం శనివారం నాటికి మూడో రోజు చేరింది. ఈ సందర్భంగా లోక కలాయనం కోసం భాగవత పఠనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మీడియా చైర్మన్ బాలకృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో భాగవత సమాజ అధ్యక్షుడు కర్ణ రామకంచిరెడ్డి, అలవలపాటి నారాయణరెడ్డి ప్రొద్దుటూరు భాస్కర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా చైర్మన్ రసూల్ ప్రమాణం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం వైసీపీ నాయకుడు ఓతూరు రసూల్ నూర్బాషా కార్పోరేషన్ చైర్మన్గా శనివారం ప్రమాణం చేశారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న రసూల్కు ఇటీవల నూర్బాషా కార్పోరేషన్ చైర్మన్ పదవిని అధిష్టానం నియమించింది. ఈ క్రమంలో ఆయన విజయవాడలోని బిసి భవన్లో శనివారం ప్రమాణస్వీకారం చేశారు. చాలా కాలంగా వైఎస్ కుటుంబ సభ్యులకు వెన్నుదన్నుగా ఉంటూ వస్తున్నారు. వైఎస్ కుటుంబ సభ్యులు తలపెట్టిన ప్రతి కార్యక్రమంలోనూ రసూల్ ముందు వరుసలో ఉంటారు. ఈ క్రమంలో రాష్ట్రస్థాయిలో రసూల్ సేవలను వినియోగించుకునేందుకు అధిష్టానం చైర్మన్ పదవిని అప్పగించిందని వైసీపీ వర్గీయులు వెల్లడించారు. దూదేకుల సంఘం సంక్షేమం అభివృద్ధి కోసం తాను శాయిశక్తులా కృషి చేస్తానని రసూల్ ఈ సందర్భంగా వెల్లడించారు.

రసూల్కు ఘన సన్మానం

నూర్బాషా చైర్మన్ ఓతూరు రసూల్కు ఘన సన్మానం లభించింది. విజయవాడలో నూర్బాషా కార్పోరేష్ చైర్మన్గా ప్రమాణం చేసిన అనంతరం పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, జెసిఎస్ కన్వీనరు పార్నపల్లె కిశోర్, వైసీపీ నాయకులు సిద్దయ్య,, గంగరాజు,డానియల్, బాషాలు మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు.అనంతరందుశ్శాలువతో రసూల్ను సత్కరించారు.

డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి :తుర్లు ఆనంద యాదవ్

విశాలాంధ్ర-మదనపల్లి :ప్రైవేట్ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న తుర్ల ఆనంద యాదవ్ అన్నారు. శనివారం ఆయన మదనపల్లి కార్ డ్రైవర్ల అసోసియేషన్ తో ముఖాముఖి కలుసుకొని ఈసారి ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా నన్ను గెలిపించి పార్లమెంటు పంపించాలని అభ్యర్థించారు. పార్లమెంట్ సభ్యుని నన్ను గెలిపిస్తే ప్రైవేట్ డ్రైవర్ల అందరికీ ప్రత్యేకమైన స్టాండ్ ఏర్పాటు చేసి వారికి ఇన్సూరెన్స్ రేషన్ కార్డులు పక్కా గృహాలు తోపాటు వాహనాలు కొనుక్కోవడానికి రాయితీలతో కూడిన రుణాలకు ఇస్తానని హామీ ఇచ్చారు.ఏదైనా సరుకు గాని ప్రజలు గాని తరలించడానికి డ్రైవర్ పాత్ర చాలా కీలకమన్నారు. అలాంటి వారిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదు అన్నారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్లు సుందరం రమణ రామాంజనేయులు శ్రీనివాసులు వెంకటరమణ,డ్రైవర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వెలగని వీధిదీపాలు...అంధకారంలో హర్సిలీ హిల్స్..!

పట్టించుకోని పర్యాటక శాఖ అధికారులు..భయాందోళనలో పర్యాటకులు

విశాలాంధ్ర-బికొత్తకోట : ఆంధ్ర ఊటీ హార్సిలి హిల్సుర్యాటకశాఖ ఆవరణంలోని రెస్టారెంట్ గవర్నర్ బంగ్లా అతిథి గృహాల సముదాయాలలో ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాలు వెలగడం లేదు. దీంతో పర్యాటకులు రాత్రి వేళలో బయటకు వచ్చి వాతావరణాన్ని ఆస్వాదించలేక పోతున్నామని దీంతోఇబ్బందులకు గురవుతున్నమన్నారు వివిధ ప్రాంతాల నుంచి హార్సిలీ హిల్స్ కు ఎంతో ఇష్టంగా వస్తున్న పర్యాటకులకు ఇక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడంతో నిరాశకు గురవుతున్నారు. ప్రధానంగా టూరిజం కాన్ఫరెన్స్ హాల్ రెస్టారెంట్ గవర్నర్ బంగ్లా తదితర అతిథి గృహాల సముదాయాలలో ఏర్పాటుచేసిన వీధి దీపాలు వెలగకపోవడంతో చీకట్లో కమ్ముకుంటున్నాయి. దీంతో పర్యాటకులు భయాందోళనకు గురవుతున్నామని వారన్నారు. అసలే ఎత్తయిన ప్రదేశం ఆపై మంచుతో కప్పబడే ఉండడంతో పర్యాటకులు రెస్టారెంట్‌కు రావాలన్నా అతిథి గృహాలలోకి వెళ్లాలన్న కనీస దారి కూడా కనపడకుండా చీకటి అలుముకుంటున్నదని పరాటకుల ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు స్థానిక టూరిజం మేనేజర్ సాల్విన్ రెడ్డికి పలువురు పర్యాటకులు ఫిర్యాదు చేసిన అతన్నించి ఎలాంటి స్పందన రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేల కిలోమీటర్ల నుంచి ఎంతో ఇష్టంగా ఆర్సి హిల్స్ వద్దామని వస్తే హిల్స్లో కనీస సౌకర్యాలు కూడా పర్యాటకశాఖ కల్పించడం లేదని అద్దెల మాత్రం భారీగా వసూలు చేస్తున్నారని రూములకు వెళ్లేందుకు కూడా మార్గాలు కనిపించకుండా పోతున్న పట్టించుకోవడంలేదని పర్యాటకులు అంటున్నారుపలు అతిథి గృహాల సముదాయంలో కూడా చెట్లు చెత్త పేరుకుపోయి విష సర్పాల భయంతో పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టూరిజం అధికారులు స్పందించి ఆర్సిలీ హిల్స్ లో పరిస్థితులను పరిశీలించి టూరిజం సముదాయంలో పరిశుభ్రత పెంపుకు, వీధి దీపాల మరమ్మతులకు మరమ్మత్తులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయితే పర్యాటకులు విషయాన్ని నేరుగా ప్రశ్నిద్దామని మేనేజర్ ను ఆరా తీస్తే మేనేజర్ అందుబాటులో ఉండడం లేదని సమాధానం వినిపోస్తోందని వాపోతున్నారు. టూరిజం మేనేజర్ హిల్స్లో ఎప్పుడు ఉంటారో ఎప్పుడు బయట ఉంటారో తెలియకుండా పోతుందని ఇక్కడ సిబ్బందిపై పర్యవేక్షణ కూడా కరువైందని పర్యాటకుల ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. గతం లో టూరిజం మేనే జర్‌లో అనునిత్యం హార్సీ హిల్స్లో అందుబాటులో ఉండి పారిశుధ్యం మెరు గుకు పర్యాటకులు భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టేవారు. పర్యాట కులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలను సత్వరమే అందుబాటులో ఉండేలా పర్య వేక్షించే వాళ్ళు అయితే గత ఏడాదిగా ప్రస్తుత టూరిజం మేనేజర్ ఏమాత్రం పట్టించు కోకపోవడంతో ఇక్కడ సిబ్బంది వారి వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్నారనే విమర్శలున్నాయి, పర్యాటకులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.కనీసం అతిథి గృహా లు సక్రమంగా శుభ్రం చేయడం లేదని రెస్టారెంట్‌లో కూడా నాణ్యతతో పాటు రుచిగా భోజనాలు తయారు చేయడం లేదని పర్యాకులు వాపోతున్నారు. అయినా ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని, గత్యంతరం లేని పరిస్థితిలో వచ్చి వెళుతున్నామని కర్ణాటకకు చెందిన పలువురు పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఎన్నోసార్లు హిల్స్‌కు వచ్చామని టూరిజం మేనేజర్ సిబ్బంది ఆప్యా యత పలకరింపులతో చాలా సంతోషంగా ఉండేదన్నారు. హిల్స్ పై ఉండే విశేషా లను వివరించే వారిని ప్రస్తుతం అలాంటి వాతావరణం కరువైందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

వైకాపాను ఆదరించండి :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామసముద్రం : వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ భాష కోరారు శనివారం పింఛన్ల పెంపులో భాగంగా స్థానిక జనార్ధన స్వామి ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశం ఎంపీపీ కుసుమకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి పాదయాత్రలో ప్రజ లకు ఏ హామీలు ఇచ్చారో అవి నెరవేరుస్తున్న ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. మరో రెండు నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతాయని ప్రజలు వైకాపాను ఆదరించి తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామచంద్రారెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి ఎగ్జిక్యూ టివ్ మెంబర్ కృష్ణారెడ్డి వైస్ ఎంపీపీలు వెంకటరమణారెడ్డి, గంగాధర్ నాయుడు, కన్వీనర్ నందకుమార్ రెడ్డి, కానగాని గెవన్న ఎంపీడీవో నారాయణ స్వామి తహసిల్దార్ దైవరాజన్ డాక్టర్ ప్రకాష్ సుభాష్ శివ నారాయణ స్వామి కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలలో అపర్చునిటీస్ మేనేజ్మెంట్ అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కళాశాల నందు డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ వారు కెరీర్ ఆపేర్చునిటీస్ ఇన్ మేనేజ్మెంట్ అను అంశం పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్సు పర్సన్స్ గా బెంగళూరు లోని హెచ్ ఎస్ బి సి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కె ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ముక్యంగా ఏం.బి.ఏ విద్యార్థులకు వారి స్పెషలైజషన్ లు ఎంతో ముఖ్యమని, వాటిలో హెచ్ ఆర్, మార్కెట్టింగ్, డేటా అనలిటిక్స్ మరియు ఫైనాన్స్‌లపై ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం మేనేజ్‌మెంట్ కోర్సుల విద్యార్థులకు జాబ్ మార్కెట్‌లో సరికొత్త కొలువులు ఉన్నాయని, హెచ్‌ఆర్, ఫైనాన్స్, మార్కెటింగ్ వంటి సంప్రదాయ విభాగాలతోపాటు కన్సల్టింగ్, డేటా అనలిస్ట్, డేటా మేనేజర్స్, స్ట్రాటజీ మేనేజర్స్ వంటి ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు.ఎంబీఏ విద్యార్థులు ఇండస్ట్రీ పరిణామాలపై అవగాహన పెంచుకుంటూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో షైక్షావలి, స్పెషలిస్ట్ ఐబీ ఆపరేషన్స్, నూరభాష షైక్ ఆపేరేషన్స్ మేనేజర్, బీఎన్పీ పరిబాస్, విభాగాధిపతి డాక్టర్ గీతా దేవి, కో ఆర్డినేటర్ వెంకటరావు లు పాల్గొన్నారు.

రా.. కదలిరా కార్యక్రమంతో టీడీపీకి జోష్

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబు చేపట్టిన రా..కదలిరాకార్యక్రమంతో వైసీపీ పునాదులు కదలడం ఖాయమని,అలాగే ఈ కార్యక్రమం ద్వారా టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం, వైసీపీకి గుబులు మొదలైందని పేర్కొన్నారు.రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి, పీలేరు మండల అధ్యక్షులువారణాసి శ్రీకాంత్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు అమర నాద రెడ్డిలు వైకాపాపై విమర్శలు గుప్పించారు. వారు పీలేరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో రంగాల వారీగా మోసపోయిన ప్రజలకు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పూర్వ వైభవం రానుందని తెలిపారు.ఈ నెల24న పీలేరులో జరిగే చంద్రబాబు రా కదలిరా బహిరంగ సభను అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి,విజయ్ కుమార్‌లు మాట్లాడుతూ బిసిలు ఐక్యమత్యంగా ఉండి తెలుగుదేశం పార్టీని బలోపేతం దిశగా తీసుకోపోవాలని,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బిసిలకు ప్రత్యేక చట్టం, కోల్పోయిన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు పునరుద్ధ రించడానికి తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీలేరు పట్టణ అధ్యక్షులు దళ వాయి సురేష్ కుమార్ రెడ్డి,(కంచి సూరి) మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, మైనారిటీ నాయకులు షౌఖత్, చాను, రమణా రెడ్డి, అబీద్,పవన్ కుమార్ రెడ్డి,మొహమ్మద్ పీర్, షరీఫ్,రెడ్డి ముని,ఇస్మాయిల్,షామియానా జయచంద్రా రెడ్డి,ఎర్రగుంట్ల పల్లి అమర నాద రెడ్డి,కేజీన్ రెడ్డి బాష, ఖాజాపీర్,ఎస్సి నాయకులు నగరిమడుగు సుబాష్,వసంతల రాజ, వరంపాటి రెడ్డెప్ప రెడ్డి,రహంతుల్లా,క్రాంతి, హనీఫ్, చంద్రయ్య, శ్రీనివాసులు,ఫర్హాద్, శ్రీనాద్,వెంకట రమణ నాయక్ పాల్గొన్నారు.

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలే :సిఐ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు : ఎన్నికలు సమీపిస్తున్నాయని అన్నర్లు సృష్టించిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన చట్టపరమైన చర్యలే కాకుండా కఠినమైన చర్యలు తీసుకుంటామని పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి వెల్లడించారు శుక్రవారం పీలేరు మండలంలోని ఎర్రగుంటపల్లి పంచాయతీ నెట్టిబండ వద్ద గ్రామస్తులతో ఆయన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూదం నాటు సారాయి తయారీ బహిరంగ ప్రదేశాలలో మద్యం వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు జరిపితే వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు.ముఖ్యంగా గ్రామస్తులలో గ్రామస్తులు ఐకమత్యంగా ఉండాలని తాము ఆకాంక్షిస్తున్నామని వారు గ్రామస్తులను కోరారు ఈ కార్యక్రమంలో ఎర్రగుంటపల్లి ఎంపిటిసి అమర్నాథరెడ్డి పోలీసు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగం శోచనీయం : సాంబ

విశాలాంధ్ర-మదనపల్లి :అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 జారీ చేయడాన్ని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే జివోను ఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్‌వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం అప్రజాస్వామికమని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకుండా సమ్మె నిషేదిస్తూ, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గమన్నారు.

అంగన్వాడి చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు-డాక్టర్ చంద్రశేఖర్

విశాలాంధ్ర-పీలేరు: చిన్నారుల విద్యాబ్యాసం వ్యాధులు లేని శరీరంతోనే సాధ్యం అని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు.శనివారం పి హెచ్ సి తలుపుల పరిధి లోని మొరవవడ్డిపల్లి, అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు డాక్టర్ చంద్రశేఖర్ చే ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ,పిల్లలు తరచు వ్యాధులకు గురి కావడం, కారణాలు తెలుసుకునే నైపుణ్యం తల్లిదండ్రులకు అంగన్వాడీ కార్యకర్తలకు ఉండాలన్నారు.దంత రక్షణలో భాగంగా పంటి శుభ్రత, స్నానం,జుట్టు,శరీర శుభ్రత,క్రమశిక్షణ, స్నేహితులతో మంచి పలకరింపు,ఇలాంటి మేలైన అలవాట్లతో చిన్నారులు అవసరమగు విద్యను మనోరంజకంగా అలవర్చుకుంటారన్నారు.తదుపరి పిల్లలకు చెవి,ముక్కు,గొంతు మొదలగు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన పిల్లకు డాక్టర్ చంద్రశేఖర్ మందులు పంపినిచేశారు .కార్యక్రమంలో హెచ్.ఇ.కొండయ్య,ఏ యన్ యం రేణుక,సి హెచ్ ఓ,రాజేశ్వరి , అంగన్వాడీ టీచర్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర -పీలేరు: పీలేరు పట్టణ శివారు ప్రాంతమైన కడప రోడ్డు ఎంఎం ఫంక్షన్‌హాల్ సమీపంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో వైదేహి ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి పీలేరు వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి,విశ్రాంత ఏఎస్పి సూర్యనారాయణ రెడ్డి పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండలి సలహా సభ్యులు, వైసీపీ యువ నాయకులు హబీబ్ భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైదేహి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు దుర్గ ప్రసాద్ రెడ్డి నిర్వహణలో వివిధ వ్యాధిగ్రస్తులకు చికిత్సలు చేయించారన్నారు.

కారుతో సహాఎర్రచందనం స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు: కారుతో సహా ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నామని పీలేరు డీఎఫ్ఓ సంచార ధర నిఘ విభాగం జెవి సుబ్బారెడ్డి, ఎఫ్ ఆర్ ఓ వెంకట రమణ తెలిపారు.ఈ సందర్భంగా జై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమకు అందిన రహస్య సమాచారం మేరకు పీలేరు పట్టణంలోని చిత్తూరు రోడ్డులో ఉన్న రైల్వే గేట్ సమీపంలో తమ సిబ్బందితో నిఘాను ఏర్పాటు చేసి పలు వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. శనివారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో పీలేరు చిత్తూరు వైపు వస్తున్న ఒక వాహనం అతివేగంగా రైల్వే గేటు వద్ద తమ సిబ్బందిని చూసి కారును ఆపి చీకట్లో పారిపోయారని తెలిపారు. తమ సిబ్బందితో కలిసి కారును తనిఖీ చేయగా హుందాయి వర్ణ(కారు)నెంబర్ ఏపీ 39 క్యూ0497 గల కారులో 10 ఎర్రచందనపు దుంగలు ఉన్నాయని తెలిపారు. ఎర్రచందనం దుంగలతో పాటు వాహనం విలువ రూ.16 లక్షలు ఉంటుందని అంచనా వేశామని తెలిపారు. ఈ దాడిలో తమ సిబ్బంది ఎస్ బి ఓ ప్రతాప్,ప్రభాతేజ,చరణ్,మల్లికార్జున, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం కావాలని చండి హోమం

విశాలాంధ్ర-మదనపల్లి : చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని దశమహావిద్య సమేత మహారాజ శ్యామల చండీ హోమం మదనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ ఫంక్షన్ హాల్ నందు తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి నాయకులు కట్ట దొరసామనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్య క్షులు చమర్తి. జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడాలన్న మరోమారు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మరో అవకాశం కల్పించాలని కోరారు.

చరిత్ర సృష్టించిన టెక్వాండో విద్యార్థి తేజస్విని

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రం టౌన్ రైల్వేస్టేషన్ రోడ్డులో స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ విద్యార్థిని హస్తి తేజస్విని జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించి చరిత్ర సృష్టించింది.30 డిశంబర్ 2023 నుండి 5 జనవరి 2024 వరకు మధ్యప్రదేశ్ లో జాతీయ స్థాయిలో హెరాహోరీగా ఉత్కంఠ భరితంగా జరిగిన టెక్వాండో పోటీలలో సిల్వర్ మెడల్ సాధించి సత్తా చాటిందని ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ అధినేత హస్తి రవిశంకర్ రాజు తెలిపారు.20 వేల రూపాయలు గిఫ్ట్ గా ఇస్తామన్నారు.మా స్పోర్ట్స్ క్లబ్ నుండి మెడల్స్ సాధించిన వారికి ఇస్తున్న గిఫ్ట్ అనవాయితీని కొనసాగిస్తూ వస్తున్నామన్నారు.ఆర్గనైజింగ్ కార్యదర్శి శారదమ్మ టెక్వాండో కిట్ ప్రకటించారన్నారు.హస్తి తేజస్విని సిల్వర్ మెడల్ సాదించడం పట్ల, టెక్వాండో లో వ్యూహాత్మకంగా శిక్షణ ఇచ్చి విజయం సాధించడానికి అహర్నిశలు కృషి చేసి, సహకరించిన ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ అధినేత హస్తి రవిశంకర్ రాజు పట్ల ప్రశంసలు వెల్లువెత్తాయి.

డ్రైనేజీ నీటితో నిండిన పాఠశాల ప్రాంగణం

మురుగు నీటితో విద్యార్థుల అవస్థలు

విశాలాంధ్ర-గాలివీడు:డ్రైనేజీ వ్యర్థాలతో కూడిన మురుగు నీటితో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం నీటిగుంతను తలపిస్తోంది.మండలకేంద్రం బస్టాండు నుండి కూతవేటు దూరంలో అరవీటివాండ్లపల్లెకు వెళ్ళు మార్గంలో గల ప్రభుత్వ పాఠశాల(దిబ్బలబడి)లో దాదాపుగా 150 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.ఎగువనవున్న చిలకలూరిపేట,బస్టాండు ప్రాంత గృహాల నుండి వెలువడే వ్యర్థపునీరు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో వ్యర్థపునీరు అంతా దిగువనవున్న పాఠశాల ప్రాంగణానికి చేరుకుంటోంది.దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రాకపోకలు సాగించాలంటే కష్టతరంగా మారింది.మరోవైపు మురుగునీరు నిల్వవుండటంతో దోమలకు స్థావరంగా మారుతోంది.అంతేగాక వ్యర్థాలతో పందులకు ఆవాసంగా మారి దుర్వాసన వెదజల్లడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం వుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.పరిసరాల పరిశుభ్రతపై నిరంతరం ఉపన్యాసాలు ఇచ్చే అధికారులకు, ప్రజాప్రతినిధులకు నడిరోడ్డుపై ప్రవహించే మురుగునీటి కాలువలు కనిపించవా అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం బస్టాండు వరకు రాకపోకలతో పాదాచారులు,పాఠశాల విద్యార్థులతో రద్దీగా వుండే రహదారిపై మురుగునీరు ప్రవహించకుండా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పత్రికుల సంక్షేమం కోసం కృషి

విశాలాంధ్ర-పులివెందుల: పత్రకుల సంక్షేమ కోసం తన వంతు కృషి చేస్తానని నూతనంగా పత్రా సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ముద్దనూరు మండలం ఆరవేటిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ నందు పట్ల కులస్తులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులను కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ పత్రకుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం.కృషి చేస్తానన్నారు పత్రగుల అందులో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు నూతన కమిటీ విధివిధానాలను వారు వివరించారు రాష్ట్రంలో పత్రా కులస్తులకు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారు పూలమాలతో సన్మానించి సత్కరించారు కార్యక్రమంలో పత్రకుల కార్యవర్గ సభ్యుడు విజయ్ కుమార,మధు కుమార్. నాయుడు, వెంకమునీ శ్రీనివాసులు పత్రా కులస్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

ఎస్మా ఉపయోగించిన ముఖ్యమంత్రికి కేసీఆర్‌కు పట్టిన గతే పడుతుంది: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : 26రోజుల సమ్మె తరువాత అంగన్వాడీల పై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం చట్ట విరుద్ధం, అప్రజాస్వామికమనీ, చేతగానితనం అని ఐసీడీఎస్ అత్యవసర సర్వీస్ జోతే సమ్మె మొదటిరోజు చెప్పాల్సింది పోయి ఇప్పుడు ఎందుకు ప్రకటించారనీ ఈ నిరంకుశ,అప్రజాస్వామిక చర్యను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి. వేణుగోపాల్ తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే ఎస్మాను ఉపసంహరించాలనీ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా కడప నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి శనివారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. న్యాయమైన సమస్యల కోసం మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహిస్తుంటే, సమ్మెను పరిష్కరించాల్సింది పోయి వైసీపీ సర్కార్ మరింత రెచ్చగొడుతుందనీ శాంతియుతంగా సమ్మె చేస్తున్నారని మున్సిపల్ కార్మికుల సమ్మెను ఓర్వలేని ప్రభుత్వం కార్మికులకు అధికారులచేత షోకాజ్ నోటీసులు ఇచ్చి భయపెట్టాలని చూస్తున్నారన్నారనీ ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన వాగ్దానం మేరకు పర్మినెంట్ అంశం అమలు చేయమంటే సాధ్యం కాదని, బేసిక్ 26000 కరువు భత్యం, పెండింగ్ లోని సరెండింగ్ లీవుల ఎంక్యాష్ మెంట్ విడుదలపై కుదరదని ఖరాఖండిగా ప్రభుత్వం చెప్పడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు తారకరామారావు గోవిందు, మేలింగి రాజశేఖర్, వెంకటాద్రి, జాన్, బక్క రాజేష్, నరసింహులు పాల్గొన్నారు.

పత్రకుల కార్పోరేషన్ ఏర్పాటుకు అవినాష్‌రెడ్డి హామీ

విశాలాంధ్ర-పులివెందుల: పత్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హామీనిచ్చినట్లు వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి, వైసీపీ సీనియర్ నేత వెంకట నారాయణ, పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్‌లు తెలిపారు. శనివారం ఉదయం పులివెందుల లోని స్థానిక యస్‌సియస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కలిసి వారు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రకుల కార్పొరేషన్ ఏర్పాటు విషయమై తాము గత ఏడాది .నవంబర్ 10 వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించామన్నారు. ఇందుకు సీఎం జగన్ సానుకూలంగా స్పందించారన్నారు. పత్రులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అవినాష్‌రెడ్డిని కూడా కోరామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల జనాభా కలిగి ఉన్నామన్నారు. చట్ట సభల్లో రాజకీయంగా పత్రకులస్థులకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి త్వరలో విజయవాడలో సీఎం క్యాంప్ కార్యాలయంలో పత్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ పై చర్చించి కార్పొరేషన్ ఏర్పాటు కు తమ వంతు కృషి చేస్తానని హామీనిచ్చారన్నారు. సీఎం జగన్‌తో చర్చించి కార్పొరేషన్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అవినాష్ రెడ్డి తెలిపారన్నారు.అన్నారు. అవినాష్‌రెడ్డికి విన్నవించిన వారిలో వారితో పాటు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్ద పోతుల హనుమంతు రాయుడు, గౌరవ అధ్యక్షులు చిన్న ఆంజనేయులు ఉన్నారు.

దేశవాళీ టోర్నమెంటుకు ఎంపిక కావాలి

అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : గ్రామస్థాయిలో యువత అత్యుత్తమైన క్రీడస్ఫూర్తిని ప్రదర్శించి మండల స్థాయి మొదలుకొని జిల్లాస్థాయి , రాష్ట్రస్థాయి కి ఎంపికై దేశవాళీ టోర్నమెంట్ కు ఎంపికై రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు అంబా బత్తిన రెడ్డయ్య లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని బి ఎర్రగుడి లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్, వాలీబాల్, కోకో , కబడ్డీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి లలో నగదు బహుమతులను ప్రధానం చేసి వారిలోని క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మాజీ సర్పంచ్ రామచంద్ర, జె సి ఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీ శంకర్ నాయుడు, వైఎస్ఆర్సిపి నాయకులు చాన్ బాషా, గోపాల్ నాయుడు, మల్ రెడ్డి, శివ మల్లప్ప నాయుడు, శంకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, నరసింహారెడ్డి , రవి రెడ్డి , సురేంద్ర, కార్తీక్ ,గంగిరెడ్డి, గ్రామస్తులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో నిర్వహించే శాశ్వత నిత్య అన్నదాన పథకానికి వేంపల్లి వాస్తవ్యులు నేతి గురుమూర్తి జ్ఞాపకార్థం ఆయనసధర్మపత్ని మునెమ్మ కుటుంబ సభ్యులు 50,116 రూపాయలు విరాళం అందజేశారు. దర్శనానికి వచ్చిన భక్తులనుండి మరో రూ.70,వేలు మొత్తం రూ.1.20లక్షలు వచ్చినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, వేద ఆశీర్వచనం అందజేసినట్లు ఆయన ఎల్లడించారు.

అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం

విశాలాంధ్ర - పులివెందుల : నాలుగన్నరేళ్ల వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకాలని మన రాష్ట్రాన్ని ఈ సైకో పాలన నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కదలి రావాలని అవినీతి అరాచక పాలనను తుదముట్టించడం మనందరి బాధ్యత "రా కదలి రా .." కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరచాలని కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రాదాన కార్యదర్శి ఎక్కులాగారి విజయ్ కుమార్ రెడ్డి పిలుపు నిచ్చారు. దీని ద్వారా సైకో జగన్ రాష్ట్ర ప్రజలను ఎలా లూటీ చేశాడో వివరించాలి. కులాల పేరుతో జగన్ రెడ్డి ప్రజలకు విడగొట్టి మళ్లీ సీఎం కుర్చీ ఎక్కాలని చూస్తున్నాన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు దగాపడ్డారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా పిల్ల సైకోలు కబ్జాలు చేస్తున్నారు. రాష్ట్రంలో లాఅండ్ ఆర్డర్ గాడితప్పింది. దీన్ని సెట్ రైట్ చేయాలంటే బాబే సీఎం కావాలి. నాడు అన్న ఎన్టీఆర్ గారు తెలుగుదేశం పిలుస్తోంది రా..కదలిరా... అంటూ కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి పిలుపు ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 29 వరకు మొత్తం 22 పార్లమెంట్ స్థానాల్లో చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహించనున్నా న్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి: 18 ఏళ్ల పైబడిన మహిళలకు 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు. 'తల్లికి వందనం' కింద ఇంట్లో చదువుకునే పిల్లలు అందరికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు. దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంవంటి పథకాలు ఉంటాయన్నారు.బీసీలు, మైనార్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములను స్థానిక వైఎస్సా ర్సీపీ రాజకీయ నాయకులు ఆక్రమిస్తున్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయతీరాజ్ వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు.

ఎస్మా ప్రయోగించినా అంగన్వాడీల ఉద్యమం ఆగదు

ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కామ్రేడ్ నాగేశ్వరి

విశాలాంధ్ర -సుండుపల్లె : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలో భాగంగా గత 26 రోజులుగా సుండుపల్లె ప్రాజెక్టులో నిర్వాధిక సమ్మె నిర్వహిస్తుంటే కార్మిక వర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి జిల్లా కో- కన్వీనర్ సరోజమ్ములు తెలిపారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ గత 25 రోజులుగా సమ్మె చేస్తుంటే పట్టించుకోలేని కారణం చేత 24 గంటల నిరాహార దీక్ష చేపడుతున్నామని. అవసరమైతే న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధమని ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు మా ఉద్యమం ఆగదని హెచ్చరించారు. దౌర్భాగ్యంగా కార్మిక వర్గాలను దెబ్బతీయడానికి యస్మాప్రయో గిస్తున్నామని బెదిరించడం సిగ్గుచేటు అన్నారు. ఎస్మా ప్రయోగించిన బాంబుల వర్షం కురిపించిన మా ఉద్యమాన్ని ఆపలేరు అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా దశాబ్దాల కాలంగా శ్రమదోపిడి చేస్తున్నారని ప్రస్తుత ధరలలో కుటుంబాలు పోషించుకోవడం భారంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తున్న నేపథ్యంలో వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ప్రభుత్వం కన్నా వెయ్యి రూపాయలు అదనంగా జీతం పెంచుతారని మాట ఇచ్చి మడమ తిప్పడం దౌర్భాగ్యం అన్నారు. ఇప్పటికైనా పెద్ద మనసుతో కార్మికుల పట్ల చిత్తశుద్ధితో ప్రభుత్వం దిగి రాకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు సుజాత సంధ్యా అనురాధ తులసి భారతి రజిని పద్మ లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సోషల్ జస్టిస్ పై అవగాహన కల్పించండి:కమీషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలపై స్వయం సహాయక సంఘాల సిబ్బంది అవగాహన కల్పించాలని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా ఆర్పీలతో కమీషనర్ సమావేశమై ఈ మేరకు సూచించారు. నిజమైన లబ్దిదారులకు పథకాలు అందేలా చూడాలని ఆయన కోరారు. సమావేశంలో మెప్మా సీఓ వసంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత:ఎస్పీ

విశాలాంధ్ర-కడప : పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శనివారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియన్స్ డే' నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత , స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బందికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం తగదు

డీసీసీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్ బాబు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : అంగన్వాడీలపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్ బాబు ఖండించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలి రాజకీయాల్లో నిమగ్నమయ్యారని ఘాటుగా విమర్శించారు.కార్మికుల సమస్యలు పరిష్కరిం చకుండా ఎమ్మెల్యేల స్థానాలు మార్చినంత మాత్రాన గెలవటం అసాధ్యమన్నారు. ప్రజాతంత్ర వాదులంతా ప్రభుత్వ చర్యలను ఖండించాలని కోరుతున్నామని సోమిశెట్టి మనోహర్ బాబు పేర్కొన్నారు. కాగా.. సమస్యల పరిష్కారం కోసం గత 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై జగన్ సర్కార్ ఉక్కుపాదం మోపింది. అంగన్వాడీల సమ్మెపై సర్కార్ ఎస్మా అస్త్రాన్ని ప్రయోగించింది. అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారిని అత్యవసర సర్వీసు కిందకు తీసుకొస్తూ జీవో జారీ చేసింది. ఆరు నెలలు పాటు సమ్మె నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీల సేవలు అత్యవసర సర్వీసులు కిందకు రానప్పటికీ... వారిని అత్యవసర సర్వీసుల కిందకు ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ మేరకు జీవో నంబర్ 2ను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది.దీనిపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగురుద్రరాజు ఆధ్వర్యంలో అంగన్వాడీలకు మద్దతుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హైకోర్టు లో తేల్చుకుంటాని సిద్ధంగా వుందని ప్రభుత్వ నియతృత్వ వైఖరిని ప్రజల్లో తీసుకువెళతామని ముఖ్యమంత్రి జగన్‌కి ఘాటుగా విమర్శించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు:ఎమ్మెల్యే

విశాలాంధ్ర -మైలవరం : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్రములో పాలనా జరుగుతోందని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు చెరెడ్డి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం మండల కేంద్రమైన మైలవరం లో పెన్షన్ పంపిణి కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని పెన్షన్ ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపిపి, చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతు అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్ కె చెందుతుందని తెలిపారు.ఇంకా ఎవరికైన పథకాలు అందుకుంటే సచివాలయంలలో దరఖాస్తు చేసికోవాలని ఎంపిపి సూచించారు. ఈ కార్యక్రము లో జడ్పీటీసీ మహాలక్ష్మి,ఎంపిడిఓ, మార్కెట్ యార్డ్ చైర్మన్, అధికారులు,చెరెడ్డి చెన్నకేశవ రెడ్డి,జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి మరియు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సిట్టింగ్ ఎంఎల్ఏ మేడాకే టికెట్

విశాలాంధ్ర-సిద్దవటం : వైసిపీ అధిష్ఠానం రాజంపేట సిట్టింగ్ ఎంఎల్ఏ మేడాకే టికెట్ ఖరారు చేసింది. తాడేపల్లిలో శుక్రవారం సీఎం జగన్మోహన్ రెడ్డిని ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డిలు కలిశారు. ఈ మేరకు సీఎం రాజంపేట వైసీపీ సిట్టింగ్ ఎంఎల్ఏ మేడాకే టికెట్‌ను అధికారికంగా ఖరారు చేసినట్లు తెలిసింది.

రాష్ట్రంలో నిరుద్యోగుల శాతం పెరిగింది

తెలుగు యువత అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పోరేషన్ : ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ సిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిరుద్యోగ సంఖ్య పెరిగిందని తెలుగు యువత రాష్ట్ర నాయకులు కర్నాటి అమర్నాథ్ రెడ్డిలు అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి పార్టీ అధికారంలోకి వస్తానే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని ఆయన తెలిపారు ఎన్నికల అనంతరం ఐదు వేల రూపాయలు వాలంటరీ ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులను మోసం చేశారన్నారు రాష్ట్రంలో జాబ్ ఇవ్వకపోగా యువతను మత్తుకు బానిస చేశారన్నారు రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్లు రాలేదు కానీ ప్రతి వీధికి వైన్ షాపులు మాత్రం వచ్చాయన్నారు వీటన్నింటిపై రాబోయే రోజుల్లో ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు జియావుద్దీన్, ఫైజిల్, ప్రసాద్ రెడ్డి, చక్రి, బండి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై ఎస్మా అప్రజాస్వామికం

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎన్. వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్ : జీవో ఎంఎస్ నెంబర్ 2 ద్వారా అంగన్వాడి టీచర్స్,ఆయాల సమ్మెను అత్యవసర సర్వీస్ మెయింటెనెన్స్ చట్టం (ఎస్మా)కింద నిషేధించడం అప్రజాస్వామికమని, ఎస్మా నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యన్. వెంకట శివ డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయకుండా, సుప్రీంకోర్టు చెప్పినటువంటి గ్రాట్యుటి అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను ఎస్మా తో నిషేధించడం దుర్మార్గమన్నారు. చట్ట వ్యతిరేకమైన పాలన కొనసాగిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిరుద్యోగులైన అంగన్వాడి వర్కర్ల సమ్మెను ఉక్కు పాదంతో అణచివేయడాన్ని, సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి పూనుకోవడం దారుణమన్నారు. ఎస్మాను ఎత్తివేసి అంగన్వాడి వర్కర్లు టీచర్లు ఆయాల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. అంగనవాడి ఆయాలు, టీచర్లు బతుకు కూడా అత్యవసర మెయింటెనెన్స్ గానే పరిగణించాలని వారికి జీతాలు గ్రాట్యుటీ ఇవ్వటం కూడా అత్యవసర సర్వీసు కిందకి వస్తుందనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం దారుణమన్నారు. అంగన్ వాడి టీచర్లు, ఆయాలు జీవన భద్రతను విస్మరించి వారి పైన ఎస్మా ప్రయోగించడం దారుణమన్నారు. గౌరవ సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని చెప్పినా, పెడచెవిన పెట్టడం, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ఉద్యమించేటటువంటి చిరుద్యోగులపై ఎస్మా ప్రయోగించడం చట్ట వ్యతిరేక పాలన కిందకి వస్తుందన్నారు తక్షణం అంగన్వాడీల సమ్మెపై ప్రయోగించిన ఎస్మా నిషేధం ఎత్తివేయాలన్నారు.

అర్హులందరికీ పారదర్శంగా పెన్షన్లు:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో అర్హులందరికీ నెలకు 3వేలు పెన్షన్ లు ఇస్తూ అవ్వతాతల ముఖంలో చిరునవ్వులు చూడడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి శాసన మండల డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం లు పేర్కొన్నారు. శనివారం రాయచోటి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో వైయస్సార్ పెన్షన్ కానుక కింద పెంచిన పింఛన్లను మరియు కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు పేదల ముగుటకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎటువంటి లంచాలకు తావు లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందజేయడం జరుగుతుందన్నారు. శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి, మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి మాటను వందశాతం అమలు చేసిన ప్రజల మన్ననలు పొందారన్నారు. ఎక్కడ ఎప్పుడు కనివిని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఒక చరిత్ర సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుందన్నారు. చెప్పిన మాట ప్రకారం 3 వేలకు పెంచిన పెన్షన్ను నేడు అవ్వాతాతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి కరపత్రాలు

విశాలాంధ్ర-కడప కార్పోరేషన్ : 6వ డివిజన్ నెహ్రూ నగర్ లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటికి కరపత్రాలు పంచి తెలుగుదేశం పార్టీ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కడప నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జి మాధవి రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఈ రాష్ట్రానికి చాలా అవసరమని తెలిపారు.